అది అంగడి.

అక్కడ శరీరం అమ్మకానికి సిద్ధంగా ఉంది.

అందాన్నిబట్టీ ఖరీదు. అక్కడ ఉన్న అందానికి ప్రత్యేకమయిన పేరుంది. వారి అందాన్ని నీతి పదాలతో వర్ణించరు.

వాణీనాథం తలెత్తి అందరివైపు చూశాడు. అలా చూడటంలో వారిలో ఏ ఒక్కరి అందంమీద శ్రద్ధ లేదు తనకు. అసలు తనకు కావలసింది వారి అందం, అవయవ సౌష్టవం కాదు. తనకు అద్దె భార్యగా ఉండే అమ్మాయి కావాలి. అయితే, ఆ అమ్మాయి తన ముఖాన్ని చూసి అసహ్యించుకోకూడదు. అలా అని ప్రేమించ నవసరం లేదు.

"మీ కే అమ్మాయి కావాలో తీసుకెళ్ళండి."

వాణీనాథం ఏ అమ్మాయి వైపూ నిశితంగా చూడలేకపోయాడు. అందుకు కారణం, తన ముఖాన్ని చూస్తున్న యువతులు చూపులు తప్పించేసుకున్నారు.

ఒక యువతిపై వాణీనాథం చూపు నిలిచింది.

వినయంగా నిలబడి ఉంది.

ఆమె ముఖంలో వేశ్య లక్షణాలు కనిపించటం లేదు. ఆమె అసలు అక్కడ ఉండవలసింది కాదు. లలాట లిఖితమ్!

"నీ పేరు?" ఆ యువతిని ప్రశ్నించాడు.

"వసుంధర." శ్రావ్యమయిన కంఠం.

"నాతో పది రోజులు గడపటానికి నీ కేదయినా అభ్యంతరమా?" వాణీనాథం అడిగాడు.

"లేదు...వస్తాను" అం దామె.

వా రందరికి యజమానురాలు ఉంది. ఆ యజమానురాలికి ఒప్పందం ప్రకారం డబ్బు ఇచ్చి బయలుదేరాడు వాణీనాథం. ఆమె చిన్న చేతి సంచితో అనుసరించింది.

వాణీనాథం కారు తలుపు తెరిచి "కూర్చో" అన్నాడు. వసుంధర మౌనంగా కూర్చుంది.

కారు నగరం మధ్య సాగిపోతోంది.

ఒకచోట కా రాపాడు వాణీనాథం. పర్సులో నుండి మూ డు వంద రూపాయల నోట్లు తీశాడు-"వసూ!" అంటూ. అతని ముఖంలోకి చూసింది. అతను ముఖం తిప్పుకొని, "నీకు నచ్చిన రెండు చీరెలు తీసుకో" అన్నాడు.

వింతగా చూసింది వసుంధర.

"డబ్బు సరిపోకపోతే ఇస్తాను." ఇవ్వబోయాడు.

"వద్దు...చాలండి" అంది.

"చూడు—చీరెలు మాత్రమే. లంగా, బ్రాసియర్, రవిక వేరేచోట తీసుకుందాం" అన్నాడు.

వసుంధర రెండు చీరెలు కొని తీసుకువచ్చింది. మిగిలిన ఇరవై ఇవ్వబోయింది. 'ఉంచు" అంటూ కారు స్టార్ట్ చేశాడు. కారు ముందుకు సాగింది. మరోచోట ఆపాడు కారు.

వసుంధరతో తనూ దిగాడు.

టాయిలెట్ సామగ్రి, లంగా, బ్రాసియర్, జాకెట్‌లు తనే స్వయంగా కొన్నాడు. కారులో ఎక్కబోతుండగా—"నీవు చాలా పొదుపుగా కొన్నావ్ చీరెలు. అందుకే ఇవి నేను కొన్నాను" అన్నాడు వాణీనాథం.

వసుంధర అదోలా నవ్వింది.

కారు కొద్ది నిమిషాలలో ఒక భవనం ముందు ఆగింది. చుట్టూ పెద్ద గార్డెన్. రెండంతుస్తుల ఆ భవంతి ఆధునికంగా, అపురూపంగా ఉంది.

కారు భవనం కాంపౌండ్‌లో ప్రవేశించింది.

విప్పారిన కళ్ళతో వింతగా చూసింది వసుంధర.

వాణీనాథం, వసుంధరా లోపలకు నడిచారు.

# అంగడిబొమ్మ

## ఉత్పల వరదరాజా

ఆ భవనంలో ఉన్న దాదాపు నలుగురు నౌకర్లు వచ్చి నిలబడ్డారు. "ఈమె పేరు వసుంధర।।। నా తరువాత ఈ ఇంట్లో మీరు గౌరవించవలసిన స్త్రీ ఈమె. ఆమె ఇక్కడ పది రోజులు ఉంటుంది. ఈ పది రోజులు ఏవిధంగానూ ఆమెకు కష్టం కలిగించకూడదు. రా, వసుంధరా!" అంటూ మేడమీదకు తీసుకువెళ్ళాడు.

పై భాగంలో ఒక గదిలోనికి తీసుకువెళ్ళాడు. సోఫా సెట్టు. ఒకవైపు టి. వి. కూడా ఉంది. "ఈ గది నీది. ఇది టి. వి. ఏం తోచనప్పుడు ఇక్కడ కూర్చోవచ్చు." మరో గదిలోనికి నడిచాడు. "ఇది బెడ్ రూమ్...నీ బెడ్ రూమ్", అన్నాడు.

వసుంధర అప్పటికే మతిపోయిన దానిలా చూస్తోంది. "వసూ! జీవితం చాలా చిత్రమయింది. వెతక్కపోయినా, కొందరికి బంగారు తీగె దొరుకుతుంది. కొందరు మన కెందుకులే అనుకుంటే, చాటుగా ఉండి త్రాచులా కాటు వేస్తారు. నేను నీవు ఊహించిన సుఖం ఇవ్వటానికి ఇక్కడకు తీసుకురాలేదు."

వసుంధర వింతగా చూసింది.

"చాలామంది మగాళ్ళు నిన్ను ఉపయోగించుకుంటారు. నీవు వారికి ఉపయోగపడతావ్. కాని, ఈ రెండూ నా కవసరంలేదు. నిన్ను ఎందుకు తీసుకువచ్చా ననేది నీ ప్రశ్న కావచ్చు...నా అంత అందవికార మయిన వ్యక్తి ఈ సృష్టిలో లేడని భావిస్తాను. నన్ను హింసించిన బ్రూట్స్. రా స్కెల్స్ చాలా మంది ఉన్నారు. అలాగే అమ్మాయిలు కూడా! అందరికంటె వింతయిన వ్యక్తి మా మరదలు...మీనాక్షి." బరువుగా ఊపిరి వదిలాడు వాణీనాథం.

అతనివైపు ఆశ్చర్యంగా చూస్తుండిపోయింది వసుంధర.

వాణీనాథం తెల్లబట్టలు తొడిగి అటకు వదిలిన ఎలుగుబంటిలా ఉంటాడు. సైగా మశూచితో గుంటలుపడ్డ ముఖం. ఎత్తు పళ్ళు. కొద్దిగా గూని—అతన్ని చూస్తే ఎవరికయినా అసహ్యం కలుగుతుంది.

అతని కున్న స్వచ్ఛమయిన శంక—ఇన్‌ఫిరియారిటీ కాంప్లెక్స్.

"ఒకప్పుడు ఆ సిస్తిపాస్తులు అంతగా లేవు. ఓ అయిదు వేల రూపాయిలతో బిజినెస్ స్టార్ట్ చేశాను...అప్పుడే మా అక్కయ్య కూతురు మీనాక్షిని నన్ను పెళ్ళి చేసుకుంటావా అని అక్క అడిగింది. మీనాక్షి అందుకు ఒప్పుకుంది. కాని...ఆ రోజు సంఘటన ఇప్పటికే కాదు; ఎప్పటికీ మరువలేను."

×× ×× ××

"బావా! నన్ను నిజంగా పెళ్ళి చేసుకుంటావా?"

"నీకు ఇష్టమయితే!"

"నాకు ఇష్టం లేకపోతే పెళ్ళి చేసుకోవా?"

"ఇది కేవలం నా ఒక్కడి సమస్యకాదు, మీనా, మన ఇద్దరి సమస్య."

"అయితే, చెప్పేది విను. బావా! నీ ముఖాన్ని నీవు అద్దంలో చూసుకో. నీ గొప్ప అందానికి మార్కులు వేసుకో. అప్పుడు పెళ్ళి చేసుకుంటా నను."

"మీనా!"

"సారీ. బావా! నీలాంటి వాణ్ణి పెళ్ళి చేసుకుని భర్త అంటూ నలుగురికి చెప్పలేను. నేను. మదన్‌ని ప్రేమించాను. అతను నీకంటే వెయ్యిరెట్లు అందగాడని అతణ్ణి చూస్తే అనుకుంటావ్. మనిషి మగజీవిగా ఉంటే చాలదు. బావా! అందం లేకపోతే మనిషయినా ఒక్కటే. చింపాంజీ అయినా ఒక్కటే."

×× ××


8-8-84


"ఆ మాటలు తూటాలుగా నా గుండెలో గుచ్చుకుపోయాయ్. ఆ తరువాత నాపై నాకే అసహ్యం కలిగింది. అదృష్టం కాని, ఏదయినా కాని వ్యాపారంలో లక్షలు గడించాను. కాని, అందాన్ని గడించలేకపోయాను." వాణీనాథం చెప్పడం ఆపాడు.

వసుంధర ముఖంలో రకరకాల మార్పులు కనిపించసాగాయ్. వాటిని గమనించటం లేదు వాణీనాథం. ఒక సిగరెట్ వెలిగించాడు.

"రేపు మీనాక్షి వస్తుంది. అయితే, నేచేసిన పొరపా టేమిటంటే— ఒకసారి మీనాక్షి ఫోనులో మాట్లాడుతుంటే, నిన్ను మించిన అందమయిన అమ్మాయిని పెళ్ళి చేసుకున్నా నన్నాను. ఆమె ఎవరో చూస్తా నంది. రేపు మీనాక్షి నా భార్యను చూడాలని వస్తోంది. నేనే నిన్ను కోరుకున్నాను అనేకంటే, నీవే నన్ను కోరుకున్నావని చెప్పాలి. నన్ను ఈ ప్రపంచంలో ఎవ్వరూ ప్రేమించలేరని తెలుసు.






అయినా. అందమయిన అబద్ధంతో నన్ను ప్రేమించా ననాలి. నేను డబ్బిచ్చి నిన్ను శా ిసించటం లేదు. అర్థిస్తున్నాను." వాణీ నాథం కళ్ళు చెమ్మగిల్లాయ్.

అది వసుంధర గమనించగలిగింది.

"మీనాక్షి నా ఇంటికి కాదు; మనింటికి వస్తుంది. ఆమెతో నీకంటే అందమయిన ఆత్మ సంస్కారంగల అమ్మాయిని పెళ్ళి చేసు కోగలిగాను అంటాను. ఆమె ముఖం ఎన్ని రంగులు మారుతుంతో నాకు తెలుసు. పది రోజులు భార్యగా నటించు. ఆ తరువాత...నీ దారి నీది...నీ వృత్తి నీవు చేసుకోవచ్చు."

వాణీనాథం అల్మారా తెరిచాడు.

మాంగళ్యం ఆమె చేతి కిచ్చాడు. "భారత స్త్రీకి అతిముఖ్యమయింది. కట్టుకో." అతని గొంతు తడబడుతూ ఉంది. వసుంధర వణికే చేతితో మాంగళ్యం అందుకుంది.

ఆమె కళ్ళు చెమ్మగిల్లాయ్.

వసుంధరను వెంటబెట్టుకొని ఇల్లంతా చూ పించాడు. ఆ విశాల భవనంలో ఎలా ఉండ లో వివరించాడు. వంట గదిని చూపించాడు. వంట మనిషిని పరిచయం చేశాడు.

×× ×× ××

ఆ రాత్రి తెల్లవారింది...

వాణీనాథం బెడ్‌మీద నుండి బద్ధకంగా వళ్ళు విరుచుకొని, ముడుక్కుని పడుకున్నా డు. "ఏమండీ! ఏమి టా మొద్దు నిద్ర...బెడ్ కాఫీ తీసుకోండి" అంటూ తట్టి లేపింది.

వాణీనాథం కళ్ళు తెరిచి విస్తుపోయాడు.

'ఎంత అందంగా ఉంది.' మనసులో అను కున్నాడు.

"ఏమండీ! లేచి డ్రె ్స చేసుకోండి. మన ఇంటికి బంధువు లొస్తున్నారు. ఈ అవతా రంతో ఉంటే ఎలా? హుందాగా శ్రీమాన్ వాణీనాథ్‌లా ఉండాలి. కమాన్..." అంటూ హడావుడి చేస్తుంటే వాణీనాథానికి మతిపో యింది.

అంతలోనే క్రింద కొలాహలం విని పించింది.

వసుంధర క్రిందకు వెళ్ళింది.

వాణీనాథం తలుపు తీ ిసి చూశాడు. మీనా క్షీ ఆమె భర్త హాలులో ఉన్నారు. వసుంధర నిండుగా పైట కప్పుకొని వారి ముందుకు వెళుతూంది. ఏం మాట్లాడుతుందో?

"హాలో... మీనాక్షి అనుకుంటాను. నమ స్తే! నా పేరు వసుంధర. వా రింకా లేవలేదు. అందుకే పరిచయం చేసుకోవల ిసిన శ్రమ నాకు కలిగింది."

"మాబారు...మదన్" అంది మీనాక్షి.

"నమస్కార మండి. మీ ఇద్దరి గురించి వారు చాలాసార్లు చెప్పారు. మిమ్మల్ని చూ సే భాగ్యం ఇప్పటికి కలిగింది. కూర్చోండి...తా యారమ్మా! కాఫీ తీసుకురా. ఏమండీ! చుట్టా లొచ్చారు" అంటూ హడావిడి చే ిసింది వసుంధర.

మీనాక్షి విస్తుపోయి చూ ిసింది.

వాణీనాథం బరువుగా ఊపిరి పీల్చాడు.

స్నానం ముగించి వస్తుంటే. "ఏమిటండీ! రాకరాక వచ్చారు కదా! అంతా లేటేనా? మాట్లాడుతూ ఉండండి. టిఫిన్ అరేంజ్ చేస్తా ను. మీనా, మదన్‌గారూ బాత్ రూమ్ అక్కడ— స్నానం చెయ్యండి. ఏమండీ! ఇంట్లో చుట్టా లున్నారు. ఛెయిన్ స్మోక్ చేయ కండి...వారికి ఇబ్బంది కలగవచ్చు. తాయార మ్మా! మార్కెట్‌కి వెళ్ళి ఫిష్, మటన్ తీసుకు రా..." తనే ఇంటందరికి ఆర్డర్స్ జారీ చే ిసింది.

వాణీనాథం మనసు పొంగిపోయింది.

వసుంధర వెళ్ళాక మదన్ అన్నా డు—"చాలా మంచి అమ్మాయ్."

వాణీనాథం అదోలా నవ్వి, మీనాక్షితో తమ పెళ్ళి గురించి, కుటుంబ పరి ిస్థితులు గు ించి మాట్లాడాడు.

టిఫిన్ చేస్తున్నప్పుడు వసుంధర అంది: "ఏం, మీనా? మీ అమ్మగారు పోవటంతో అన్ని బంధాలు తెంచుకున్నావ్. బావ అంటే ఎవరు? అమ్మ తరువాత అంతటివాడు. వస్తూ, పోతూ ఉండొద్దూ. ఏమండీ, మదన్‌గా రూ?"

"ఇలాంటి చెల్లెలు ఉందంటె వచ్చేదాన్నే" అంది మీనాక్షి నవ్వి.

మధ్యాహ్నం భోజనా లప్పుడు మీనాక్షి, మదన్‌ల కంటే వాణీనాథానికే వింతగా అని పించింది. ఈ వంట తాయారు చే ిసింది కాదు. ఖచ్చితంగా వసుంధర చే ిసి ఉండా లి...అనుకున్నాడు.

మరునాడు మీనాక్షి వెళ్ళిపోయింది.

వెళ్ళిపోతూ చిత్రమయిన ఒక వ్యాఖ్యానం చే ిసింది—"బావా! నువ్వంటే ఒకప్పుడు నాకు ఎలర్జీ. జీవితంలో నీమీద పెంచుకు న్నంత ఎలర్జీ ఎవరిమీద నేను చూపలేదు. కాని, ఇప్పుడు నిన్ను చూస్తుంటే జెల ీసి కలుగుతున్నది. అందు క్కారణం వసుంధర."

మీనాక్షి వెళ్ళిపోయింది.

ఆమె అన్న మాటలు అతని మనోఫల కంపై నుండి చెరిగిపోలేదు. వసుంధర గృ హిణిగా ఒక అంతస్తులో నిలిచి, తనను నిలిపింది.

పది రోజులు గడిచాయ్.

వసుంధర బయలుదేరింది. "నా గడువు పూర్తి అయింది. నేను వెళ్ళిపోతున్నాను" అంది.

వాణీనాథం అదోలా చు శాడు. "వసూ! నీవు ఎవరివయినా నా భార్య స్థానంలో ఉండి, భార్య ఇలా ఉండాలని చాటావు. ఎవరు ఏమన్నా నీవు శాశ్వతంగా నా భార్యవు. నా భార్యగా నిన్ను ీస్వకరిస్తాను" అన్నాడు.

వసుంధర విస్తుపోయింది.

కళ్ళలో నీళ్ళు నిండాయ్.

వాణీనాథం పాదాలపై వాలిపోయింది.